లాభాల్లో మునగండి..!

- మునగ సాగుతో మంచి లాభాలు
- రైతులకు సూచించిన కలెక్టర్ జితేష్
- వ్యవసాయ క్షేత్రంలో మాటామంతీ

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

టేకులపల్లి, అక్టోబర్ 10: బహుళ ప్రయోజనాలున్న, మంచి డిమాండ్ ఉన్న మునగ వంటి పంటలనే సాగు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. మండలంలోని బేతంపూడి పంచాయతీ తొమ్మిదోమైలుతండా గ్రామ రైతు బానోత్ రాజుకు చెందిన మొక్కజొన్న పంటను, నర్సయిగూడెం రైతు కొమరం యాదగిరికి చెందిన పత్తి సాగును గురువారం పరిశీలించారు. అక్కడే రైతులతో ముచ్చటించారు. ఆయా పంటల సాగు ఖర్చు-ఆదాయం వివరాలను తెలుసుకున్నారు. సాగు లాభనష్టాలను రైతులతో కలిసి లెక్కించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ''మీ ప్రాంతంలోని భూముల్లో బాగా పండే, డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి'' అని సూచించారు. మునగ సాగు లాభసాటిగానూ, బహుళ ప్రయోజనకారిగా ఉంటుందని చెప్పారు. మునగ కాయలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, ఔషధ తయారీకి మునగ ఆకు ఉపయోగపడుతుందని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని వివరించారు. బేతంపూడి ఉత్తమ రైతు బచ్చలకూరి అశోక్ ఇంటి వద్ద పాడి గేదెలను చూశారు. కోళ్లు, చెరువులో చేపలు పెంచుతున్నట్లుగా తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. రైతులు ఇలా సమగ్ర వ్యవసాయం చేస్తే మంచి లాభాలు వస్తాయని అన్నారు. ఎంపీడీవో రవీంద్రరావు, ఏవో అన్నపూర్ణ, ఎంపీవో గణేష్ గాంధీ, ఏపీవో శ్రీనివాస్, ఆర్ఐ రత్తయ్య, ఏఈవోలు శ్రావణి, భాగ్యశ్రీ, రమేష్, రోహన, పంచాయతీ కార్యదర్శి మీనాకుమారి, ఈసీ తిరుపతయ్య, భద్రం తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో లక్ష్యాలను సాధించవచ్చు

మాట్లాడుతున్న జీఎం దుర్గం రాంచందర్

మణుగూరు టౌన్, అక్టోబర్ 10: సింగరేణిలో 2023-24 వార్షిక సంవత్సరంలో 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని వందశాతం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ ఆధ్వర్యంలో ఏరియా వర్క్‌షాప్‌లో 'ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర'పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడతూ... ఉత్పత్తి లక్ష్యం ఎంత పెద్దదైనా సమష్టి కృషితో సునాయాసంగా సాధించవచ్చన్నారు. అనంతరం ఉద్యోగులు, ఒప్పంద కార్మికులతో ఆత్మీయ సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ ఎస్ రమేశ్, డీజీఎం ఫైనాన్స్ అనురాధ, డీజీఎం స్టోర్స్ రామకృష్ణ, డీవైఎస్ఈ శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కే శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ నుంచి కృష్ణం రాజు, సీఎంవోఏఐ నరుంచి సాయిల సురేశ్, డీవైఎస్ఈ శోభన్, అధికారులు పాల్గొన్నారు.

ఇల్లెందు ఏరియాకు ఉజ్వల భవిత

భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే, ఏరియా జీఎం

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 10: సింగరేణి ఇల్లెందు ఏరియాకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. జేకే ఉపరితల గనిలో గురువారం 'ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర' అంశంపై సదస్సులో ఆయన మాట్లాడారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లెందుకు ఘన చరిత్ర ఉందన్నారు. జీఎం జాన్ ఆనంద్, ఎస్ వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం, సింగరేణి ఉద్యోగులు-అధికారులు సహపంక్తి భోజనాలు చేశారు.

వెదురు సాగుతో అధిక ఆదాయం

అశ్వారావుపేట, అక్టోబర్ 10: వెదురు సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. స్థానిక కొబ్బరి విత్తనోత్పత్తి నర్సరీని గురువారం సందర్శించారు. నర్సరీలోని వెదురు మొక్కలను పరిశీలించారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ఇతర పంటలతో పోల్చితే వెదురు సురక్షితమైనదని, ఒక్కసారి నాటితే దీర్ఘకాలం ఆదాయం ఇస్తుందని వివరించారు. సాగు భూముల సరిహద్దుల్లో నాటుకుంటే పంటలకు రక్షణగా కూడా ఉంటుందని అన్నారు. ఈ వెదురు మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నర్సరీలో 25,000 వెదురు మొక్కలు ఉన్నాయన్నారు. వెదురు మొక్కల నిర్వాహణకుగాను ఎకరాకు రూ.20,000ను సబ్సిడీగా ప్రభుత్వం ఇస్తున్నదని తెలిపారు. రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలను ఉద్యానవనాధికారులకు అందజేసి మొక్కలు తీసుకోవచ్చని సూచించారు. ఉద్యానవనాధికారి జి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'సీఐటీయూ కృషితోనే బోనస్, వేతనాలు'

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 10: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సీఐటీయూ కృషితోనే బోనస్, వేతనాలు అందాయని జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. ఇల్లెందులోని కార్యాలయంలో గురువారం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పండుగ ముందు బోనస్‌తోపాటు వేతనాలు ఇప్పించిన జీఎం జాన్ ఆనంద్‌కు కాంట్రాక్ట్ కార్మికులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్‌లోని కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇప్పించేలా కృషి చేయాలని జీఎంను కోరినట్లు చెప్పారు. నాయకులు తాళ్ళూరి కృష్ణ, సుల్తానా, మరియా, వెంకటమ్మ, నాగరాజు, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

'పామాయిల్' సదస్సుకు రైతులంతా రావాలి

పాల్వంచ, అక్టోబర్ 10: అశ్వారావుపేటలోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఈ నెల 12న జరిగే రైతు సదస్సుకు, ధర్మాదారంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్రారంభోత్సవానికి పాల్వంచ నుంచి రైతులంతా రావాలని పామాయిల్ రైతు సంఘం నాయకుడు కిలారు నాగేశ్వరరావు కోరారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. నాయకులు గంగిరెడ్డి సుందర్‌రెడ్డి, అనుబ్రోలు వెంకట్రావు, గంగిరెడ్డి భువన్ సుందర్‌రెడ్డి, పూసల విశ్వనాథం, బండి అంజయ్య, లింగమనేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: అమ్మవారికి పూజలు, సారపాక: పడిపూజలో భవానీలు, దుమ్ముగూడెం: కుంకుమపూజలో అర్చకులు, మహిళలు

భద్రాచలం: రామయ్య సన్నిధిలో..

అశ్వాపురం: మల్లెలమడుగులో..

సారపాక: సద్దుల బతుకమ్మ వేడుకల్లో..

అన్నపురెడ్డిపల్లిలో..

పర్ణశాల: మహాలక్ష్మి అలంకరణలో..

దుర్గాదేవిగా అమ్మవారు

శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఎనిమిదోరోజు గురువారం కనకదుర్గ అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పాల్వంచ మండలంలోని పెద్దమ్మ గుడి యాగశాలలో ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హోమం తదితరాలను అర్చకులు నిర్వహించారు.

- 'నమస్తే' నెట్‌వర్క్

దమ్మపేట: పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా, భక్తులు

మణుగూరు టౌన్: పూజల్లో పాల్గొన్న ఎస్సైలు, భక్తులు, పాల్వంచ రూరల్: పెద్దమ్మ గుడిలో రుద్ర హోమం, అన్నపురెడ్డిపల్లిలో..

సద్దుల బతుకమ్మ వేడుకలు

జిల్లావ్యాప్తంగా గురువారం చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వీధులన్నీ పూలవనాలుగా కనిపించాయి. మహిళలు, యువతులు, చిన్నారులు.. అంతా కలిసి బతుకమ్మలను పేర్చి, ఆడిపాడి సందడి చేశారు. గౌరిదేవి పూజ చేసి ప్రసాదాలు అందజేశారు. అనంతరం బతుకమ్మలతో గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.

- 'నమస్తే' నెట్‌వర్క్

టేకులపల్లి: బతుకమ్మ, ఆడుతున్న మహిళలు

చర్ల: బతుకమ్మతో చిన్నారి

భద్రాచలం: బతుకమ్మలతో ఐద్వా మహిళలు,

కొత్తగూడెం: పూజలు చేస్తున్న మహిళలు

పర్ణశాల: బతుకమ్మలతో యువతులు, బతుకమ్మ ఆడుతున్న మహిళలు,

చర్ల:బతుకమ్మ ఆడుతున్న మహిళలు, కొత్తగూడెం సింగరేణి: హైడ్రా బతుకమ్మ

బాధితురాలికి 'చేయూత ట్రస్టు' ఆర్థికసాయం

సారపాక, అక్టోబర్ 10: బూర్గంపహాడ్ లోని గౌతమిపురం కాలనీకి చెందిన పున్నమ్మ అనారోగ్యం బారీన పడింది. విషయం తెలుసుకున్న మోరంపల్లిబంజర్‌కు చెందిన చేయూత ట్రస్టు బాధ్యులు గురువారం ఆమె నివాసానికెళ్లి రూ.4వేలు బాధితురాలికి అందజేశారు. ట్రస్టు చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కే నాగిరెడ్డి, సెక్రటరీ జక్కి రెడ్డి మల్లారెడ్డి, ట్రెజరర్ పుట్టి రాజేశ్, జాయింట్ ట్రెజరర్ గాదె నర్సిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సభ్యులు బిజ్జం వెంకట రామిరెడ్డి, శెనగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పరిశీలన

విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలిస్తున్న మెచ్చా

అశ్వారావుపేట, అక్టోబర్ 10: అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో ప్రారంభానికి సిద్ధమైన 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి వెంకన్నబాబు, సత్యవరపు సంపూర్ణ, తాళం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ప్రత్యేక గీతం ఆవిష్కరణ

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 10: సింగరేణి కాలరీస్ రూపొందించిన బతుకమ్మ ప్రత్యేక గీతాన్ని సీఎండీ బలరాం గురుఆరం ఆవిష్కరించారు. బతుకమ్మ ఔన్నత్యాన్ని తెలిపేలా అద్భుతమైన గీతాన్ని రాసిన ప్రజాకవి, సింగరేణి ఉద్యోగి జయరాజ్‌ను అభినందించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10: జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసిందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని, అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

హమాలీలకు దుస్తులు పంపిణీ

దమ్మపేట, అక్టోబర్ 10: దసరా సందర్భంగా దమ్మపేట జీసీసీ కార్యాలయంలో 16మంది హమాలీలకు రెండు జతల దుస్తులను డీఎం సామయ్య ద్వారా జీసీసీ మేనేజర్ పాపారావు గురువారం అందించారు. పాపారావును డీఎం అభినందించారు. అకౌంటెంట్ దీప్‌లాల్ పాల్గొన్నారు.

దసరా వేడుకల ఏర్పాట్లు పరిశీలన

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 10: పట్టణంలోని జేకే కాలనీలోగల సింగరేణి గ్రౌండ్‌లో జరగనున్న దసరా వేడుకల ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. ట్రాఫిక్ మళ్లింపుపై పోలీస్ అధికారులతో చర్చించారు.

కాపర్ వైర్ చోరీ

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 10: మండలంలో సుభాష్‌నగర్ సమీపంలోని కోరగుట్ట ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూమి వద్ద 16 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్‌ను దుంగలు చోరీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఇల్లెందు రూరల్ ఏఈ రవికుమార్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదైంది.

పామాయిల్ సాగుపై అవగాహన కల్పించాలి

భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్

సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 10 : ఈ ప్రాంతంలో పామాయిల్ సాగు ప్రధాన పంట అని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ వ్యవసాయ, పామాయిల్ శాఖ అధికారులకు సూచించారు. స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీలో ప్రారంభం కానున్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పామాయిల్ సాగులో అంతర పంటగా మునగ, కోకోతోపాటు చేపల పెంపకం చేపట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ డివిజనల్ అధికారి ఆకుల బాలకృష్ణ, ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబు, శ్రీకాంత్, ఎస్ఈ మహేందర్, పాల్వంచ డీఈ నందయ్య, ఏడీ జె.లక్ష్మణ్, జిల్లా వ్యవసాయాధికారి బి.బాబురావు, ఏవో పి.శివరామప్రసాద్, నాయకులు ఆలపాటి రాంప్రసాద్, బండి భాస్కర్, మొల్లపు చెన్నకేశవరావు పాల్గొన్నారు.

రేపు మెఘా వాట్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభం

అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో నిర్మించిన మెఘా వాట్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రారంభించనున్నారని, దీనికి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ పిలుపునిచ్చారు. పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో నిర్మించిన విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా రోజు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించడం శుభ పరిణామమన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, అక్టోబరు 10: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు.

నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

దుమ్ముగూడెం/పర్ణశాల, అక్టోబర్ 10: నిత్యావసర ధరలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రామచంద్రాపురం సీతారాం ఏచూరినగర్‌లో కారం నర్సింహారావు అధ్యక్షతన జరిగిన శాఖామహాసభలో ఆయన మాట్లాడారు. పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాలనను గాలికొదిలేసి విదేశీ పర్యటనలు, విద్వేష ప్రసంగాలతో ప్రజలను రెచ్చగొట్టే పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ పాండు అచ్చిరాజు, కారం బాబు, కారం కనక, ఇరుప మల్లూరు, సోంది నాగేశ్వరరావు, రాజేశ్ పాల్గొన్నారు.

ఆదివాసీలకు దోమతెరల పంపిణీ

దోమతెరలు అందజేస్తున్న ఎస్సై

పినపాక (కరకగూడెం), అక్టోబర్ 10: ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ సభ్యుడు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో మండలంలోని పద్మాపురం పంచాయతీ నీలాద్రిపేట వలస ఆదివాసీలకు 70 దోమతెరలను కరకగూడెం ఎస్సై రాజేందర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు యాకూబ్‌ఖాన్, షేక్ వసీం, అక్రం, సమీర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మణుగూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తుక్కాని పద్మ** W/o. **తుక్కాని వెంకటరెడ్డి**, వయస్సు : 46సం॥లు, **నివాసం:** ఇ.నెం. 3-72/2, నెల్లిపాక శివారు, మొండికుంట గ్రామపంచాయితీ, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతర ములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్, ఖమ్మం, బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని నెల్లిపాక శివారు, మొండికుంట గ్రామపంచాయితీ, మొండికుంట గ్రామములో గల ఇంటి నెంబరు 4-17కు సంబంధించిన ఖాళీ స్థలం విస్తీర్ణము : 295.75 చ॥గ॥, **డాక్యుమెంట్ నెం.: 167/2024,** అందులో నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ విస్తీర్ణము:587.58 చ॥అ॥ ఎసిసి ఎట్రన్ బాత్‌రూమ్ విస్తీర్ణము : 35 చ॥అ॥ గల స్థలమునకు సరిహద్దులు: **తూర్పు:** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర:** తుక్కాని వెంకటరెడ్డి గారి ఖాళీస్థలము, **ఉత్తరం:** తుక్కాని ప్రదీప్‌రెడ్డి గారి ఇల్లు, **దక్షిణము:** తుక్కాని మల్లారెడ్డి గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **21 అక్టోబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	సత్తుపల్లి	xxxxxxxxxxxxx1955	షేక్ హుస్సేన్	62128	07-జూన్-24	18.1	17.5
2	సత్తుపల్లి	xxxxxxxxxxxxx1913	షేక్ హుస్సేన్	102139	07-జూన్-24	19.3	18.7
3	సత్తుపల్లి	xxxxxxxxxxxx4384	నందిపాటి నాగబాబు	160723	22-జూన్-24	29.9	28.9
4	గాంధీచౌక్ ఖమ్మం TG	xxxxxxxxxxxx6282	కండల ప్రవీణ్ కుమార్	212906	30-జూలై-24	52.7	50.7
5	కొత్తగూడెం	xxxxxxxxxxxx9585	నల్లా సుధారాణి	45543	24-సెప్టెంబర్-24	14.1	12.1
6	సత్తుపల్లి	xxxxxxxxxxxx0088	బత్తిని ముత్యాలరావు	76903	24-సెప్టెంబర్-24	16	15.6
7	సత్తుపల్లి	xxxxxxxxxxxx3494	రవి కుమార్ మామిడి	246228	26-ఆగస్టు-24	53.5	52.3
8	ఖమ్మం	xxxxxxxxxxxx4062	చెరుకుపల్లి వీరబాబు	190382	26-ఆగస్టు-23	46.7	42.6
9	పాల్వంచ TG	xxxxxxxxxxxx1916	షేక్ మక్తున్	106231	07-జూన్-24	22.64	21.6
10	పాల్వంచ TG	xxxxxxxxxxxx4517	కందుకూరి నరేష్	68022.7	24-సెప్టెంబర్-24	17.33	16.98

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

సారపాక, అక్టోబర్ 10: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాసంక్షేమ హామీలను నెరవేర్చాలని సారపాక బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సారపాకలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15 నాటికి రైతులకు పూర్తిగా రుణమాఫీ అమలు చేస్తామని చెప్పి ఫ్యామిలీ గ్రూపింగ్, ఇతరత్రా కొర్రీలతో పూర్తిస్థాయిలో అమలుచేయలేదని దుయ్యబట్టారు. రైతుభరోసా ఇవ్వలేదని, రైతుబంధు రైతుల ఖాతాల్లో జమకాలేదన్నారు. బతుకమ్మ చీరలు కూడా ఇవ్వలేదని, పింఛన్లను పెంచలేదాన్నరు. అధికారంలోకి వచ్చి 10 నెలలైనా ప్రజాసమస్యలు ప్రభుత్వానికి పట్టడంలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించి ఎన్నికల్లో హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

పర్ణశాల, అక్టోబర్ 10: దుర్గామాత ఆశీస్సులతో మండల ప్రజలు ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండాలని తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ అన్నారు. గురువారం చిన్న బండిరేవు గ్రామంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రుల్లో భాగంగా గురువారం అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.

కోల్ కాంట్రాక్ట్ కార్మికులు నిరసన

టేకులపల్లి, అక్టోబర్10 : ఓబీ, కోల్ కాంట్రాక్టు కార్మికులు వేతనాలు, బోనస్ రాకపోవడంతో గురువారం నిరసన తెలిపారు. కోయగూడెం ఉపరితల గనిలో ఓబీ, కోల్‌లో కలిసి ఎల్ఎస్